1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health    Best for Readers    THE POWER OF RK PEN

సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 9 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/-   ఒంగోలు

VOLUME : 02  ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Sunday 9 February 2025 PAGES : 8 PRICE : 5/-





- 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది
- కాంగ్రెస్  పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది.
- బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు
- టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి

# ఊడ్చేసిన బీజేపీ

## 48 స్థానాలతో విజయకేతనం

*70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్  పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది.*

2



### ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

- ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ
- విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ
- అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు

2

### సీఎం రేసులో పర్వేష్ వర్మ

- గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు
- బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు
- జాట్ ఫేక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు.

2

### ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా



- విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు
- ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా..
- బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా..
- ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్

2



### వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం

- రైలులో మతిపోయే ఫీచర్లు!
- ముంబై-అహ్మదాబాద్ మధ్య ట్రయల్ రన్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు
- ప్రయాణంలో ప్రపంచస్థాయి అనుభూతులు అందించేలా డిజైన్
- భద్రతకు పెద్దపీట.. రైలులో 'కవచ్' వ్యవస్థ ఏర్పాటు
- మొత్తం 1,128 మంది ప్రయాణించే వెసులుబాటు
- ఆటోమెటిక్ డోర్లు, కుషన్డ్ బెర్తులు, ఆన్‌బోర్డ్ వై-ఫై వంటి ఫీచర్లు

## ఢిల్లీలో బీజేపీ విజయం

# చరిత్రాత్మకం

- ప్రతిపక్షహోదా కావాలంటే 10శాతం సీట్లు దక్కాల్సిందే
- ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో అదే జరిగింది: సీఎం చంద్రబాబు..
- సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయి
- ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచింది
- తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉంది




**అమరావతి**

ఢిల్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం చరిత్రాత్మకమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం అక్కడి ఎన్నికల్లో వర్కౌట్ అయ్యిందని, ఆ నినాదమే బీజేపీని గెలిపించిందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెద్ద సమస్యగా మారిందని, ఢిల్లీ నుంచి చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయని అన్నారు. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలుకుతుందని చెప్పారు. 1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, వాటిని తెలుగుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. కొందరు నాయకుల సంక్షేమం ముసుగులో రాజకీయ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు ఏపీ సీఎం చంద్రబాబు  ఏపీ, ఢిల్లీకి ఈ అంశంలో పలు పోలికలు - మిగతా3లో



### ఈ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైంది

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని ప్రశంస
- మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమన్న జనసేనాని
- డబుల్ ఇంజన్ సర్కార్ తో ఢిల్లీలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని వ్యాఖ్య

**అమరావతి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు పరుగులు పెడుతోంది. రెండుసార్లు అధికారం చేజిక్కించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ సహా ఆ పార్టీ నేతలు ఘోరంగా ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ సైతం చతికలపడిపోయింది. దీంతో బీజేపీ విజయం దాదాపు ఖరారయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయం పార్టీ విజయ - మిగతా3లో



### మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

- ఉత్తరాదిలో కూటమి నేతల హవా!
- మహారాష్ట్ర ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం
- అక్కడ మహాయుతి కూటమి విజయం
- తాజాగా ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరపున క్యాంపెయిన్
- ఇప్పుడు దేశ రాజధానిలో ప్రభుత్వ ఏర్పాటు దిశగా దూసుకెళుతున్న బీజేపీ
- దీంతో కూటమి నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందంటున్న రాజకీయ విశ్లేషకులు

## కార్యదర్శుల సమావేశానికి

# పటిష్టమైన ఏర్పాట్లు



**సచివాలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**

**అమరావతి**

రాష్ట్ర సచివాలయంలో మంగళవారం  జరుగనున్న కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని  రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు.  ఈ సమావేశ నిర్వహణకు  రాష్ట్ర సచివాలయంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు అన్ని శాఖలకు చెందిన మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటు వంటి లోపాలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన సూచించారు.  ముఖ్యంగా  ప్రొటోకాల్ ప్రకారం అందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఆయా శాఖల మంత్రులకు అందుబాటులో సంబందిత కార్యదర్శులు ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన కార్యదర్శులు వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలతో పాటు భవిష్యత్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా  ఈ సమావేశంలో వివరించే అవకాశం ఉన్నందున సమావేశ మందిరంలోని అన్ని టీవిలు, మైక్ లు చక్కగా పనిచేసేలా చూడాలన్నారు. సమావేశ మందిరంలో ఎటు వంటి విద్యుత్ అంతరాయం లేకుండా  తగు ముందస్తు జాగ్రత్తలు - మిగతా3లో


# ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం

-మొదటిపేజీ తరువాయి

ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేజ్రీవాల్ హయాంలోని ఢిల్లీ మోడల్ ఒక ఫెయిల్యూర్ మోడల్‌గా అభివర్ణించారు చంద్రబాబు. మౌలిక వసతుల గురించి పట్టించుకోకుండా ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారన్నారు. ఏపీలోని లిక్కర్ కుంభకోణం ముందు ఢిల్లీ లిక్కర్ స్కామ్ చాలా చిన్నదని అన్నారు చంద్రబాబు. వైసీపీ హయాంలో నాణ్యమైన లిక్కర్ సరఫరా చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ప్యాలెస్‌ల విషయంలోనూ ఏపీ, ఢిల్లీకి పోలికలు ఉన్నాయన్నారు చంద్రబాబు. రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నా.. ఢిల్లీలో శీష్ మహల్ కట్టుకున్నా.. వాటిలోకి అడుగుపెట్టలేకపోయారన్నారు. ఢిల్లీలో ఎన్డీఏ విజయం చరిత్రాత్మకమన్న సీఎం చంద్రబాబు.. వాయు కాలుష్యంతో పాటు.. రాజకీయ కాలుష్యంతో ఢిల్లీ వాతావరణం చెడిపోయిందన్నారు. చాలా మంది ఇతర నగరాలకు వెళ్లిపోయారు.. మోదీపై నమ్మకంతోనే బీజేపీని గెలిపించారన్నారు. కొందరు సంక్షేమం పేరుతో అవినీతి చేశారని.. ఏపీకి ఢిల్లీకి చాలా పోలికలు ఉన్నాయని.. బటన్ నొక్కే మోడల్ ఢిల్లీలోనూ విఫలమయ్యారని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆమోదించారని.. తాజాగా ఢిల్లీ ప్రజలు కూడా మోదీ నాయకత్వాన్ని బలపరిచారని చంద్రబాబు చెప్పారు.

**ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే..**

మోదీ మోడల్ బాగుంది కాబట్టే గుజరాత్‌లో ఐదుసార్లు గెలిచారని.. అలా సుస్థిరత అభివృద్ధికి ఏ నాయకుడైనా ప్రయత్నించాలని చంద్రబాబు చెప్పారు. అలాకాకుండా 2.0 అని మాట్లాడితే అదొక మానసిక హింస అవుతుందన్నారు. మళ్లీ వాళ్లొస్తారనే మానసిక వేదన ప్రజలకు ఉండకూడదంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే.. ప్రతిపక్షహోదా కావాలంటే



10% సీట్లు దక్కాల్సిందే అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉందని, బిహార్‌లో అది ఇంకా 750 డాలర్లుగానే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లామని, మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయని సీఎం చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకమైన విషయమని, భారత్‌కు సరైన సమయంలో వచ్చిన సరైన నాయకుడు మోదీ అని చంద్రబాబు కొనియాడారు. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్.. గుజరాత్ అభివృద్ధికి కారణం అయ్యాయని, కొందరు నేతలు సంక్షేమం పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు.

అలాంటి నేతల కారణంగా రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు మండిపడ్డారు. ఆప్ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని, కొన్ని విధానాలతో అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పరిశుభ్రతను ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని, లిక్కర్ స్కామ్‌లో చిక్కుకున్న ఎవ్వరూ బాగుపడలేదని అన్నారు. ఏపీ, ఢిల్లీలో ప్రజల ఆకాంక్షలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌ను కాటేశారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో జగన్ రుషికొండ ప్యాలెస్ కడితే.. ఢిల్లీలో కేజ్రీవాల్ శీష్‌మహల్ కట్టారని మండిపడ్డారు. ఏపీలో బటన్ నొక్కే వ్యక్తికి ప్రజలు విరామం ఇచ్చారని అన్నారు. అలాగే ఇప్పుడు ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు.

ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు. అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

# వైసీపీ నుంచి మరో ఐదుగురు జంప్

**విజయవాడ :** వైసీపీకి షాక్ తప్పదా? ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్ళనున్నారా? అన్నింటికీ మించి ఓ ఐదుగురు ఎమ్మెల్యేలు ఒకేసారి జంప్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన ఆ పార్టీకి దక్కింది కేవలం 11 స్థానాలే. ఓ ఐదు ఆరు జిల్లాల్లో అయితే కనీసం ఖాతా కూడా తెరవలేదు. అదే సమయంలో గెలిచిన 11 మందిలో జగన్మోహన్ రెడ్డి ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలుపు పొందిన వారిలో ఉన్నారు. అయితే మిగతా ఆరుగురు మాత్రం రిజర్వ్‌డ్ నియోజకవర్గాల నుంచి గెలిచిన వారే. అయితే అందులో ఐదుగురు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది. కేవలం ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసేందుకే సభకు హాజరైంది. అక్కడ నుంచి వివిధ కారణాలు చెబుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో శాసనమండలిలో మాత్రం వైసిపి ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై గళం ఎత్తుతున్నారు. కానీ ఆ ఛాన్స్ ఎమ్మెల్యేలకు లేకపోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. పైగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలనుకుంటున్నారు కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ అధినేత రాజకీయ కారణాలు చెబుతూ అడ్డుకోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గత కొద్దిరోజులుగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల కర్నూలు జిల్లా వైసీపీ సమావేశానికి



కూడా ఆయన హాజరు కాలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయన కూటమి ప్రభుత్వంపై సాఫ్ట్ కార్నర్ తో ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు విశాఖ జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కూటమి పార్టీల నేతలతో సఖ్యతగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఓ అయిదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఒకేసారి టిడిపిలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అయితే కూటమిపటిష్టమైన స్థితిలో ఉంది. 164 అసెంబ్లీ సీట్లతో అంతులేని మెజారిటీతో ఉంది. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అటువంటిది విపక్ష వైసిపి ఎమ్మెల్యేలు వస్తే తీసుకుంటుందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. 2014లో టిడిపిలోకి 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అందులో కొందరు మంత్రి పదవులు దక్కించుకున్నారు. అయితే టిడిపికి అదో మాయని మచ్చగా మిగిలింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీలోకి సైతం ఓ నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అది కూడా వైసీపీకి ప్రతికూల ప్రభావం చూపించింది. ఇటువంటి అనుభవాల దృష్ట్యా చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వస్తామంటే తీసుకుంటారా? ఆ పరిస్థితి ఉందా? అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. అయితే రాజకీయ వ్యూహంలో భాగంగా వైసీపీకి వారి గుడ్ బై చెప్పవచ్చు కానీ.. న్యూట్రల్ గా ఉంటూ వైసీపీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# ఆపరేషన్ అరణ్య,,,,

**విజయవాడ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయితీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ పంచాయితీలలో ఎలాంటి సంస్కరణలు తీసుకొచ్చాడో మనమంతా చూస్తూనే ఉన్నాం. కేవలం ఆరు నెలల కాలం లో పల్లెల్లో ఉండే సమస్యలన్నిటినీ గ్రామసభలు ద్వారా తెలుసుకొని, వాటిని పరిష్కరించి, ప్రతీ పల్లెలోనూ రోడ్లను వేయించి చరిత్ర సృష్టించాడు. దేశం మొత్తం ఈ విషయం లో మన ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా చేసాడు. రెండవ విడత గ్రామసభలు ఏర్పాటు చేసేలోపు, పవన్ కళ్యాణ్ తాను తీసుకున్న శాఖలలో ఒకటైన అటవీ శాఖపై ఇప్పుడు ద్రుష్టి పెట్టాడు. అడవులను కేంద్రంగా చేసుకొని ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో మనమంతా చూస్తూనే ఉన్నాం, ముఖ్యంగా శేషాచలం అడవుల్లో దొరికే ఎర్ర చందనాన్ని దోచుకుంటూ విదేశాలకు అక్రమ రవాణా చేయడం ఎన్నో దశాబ్దాల నుండి మనం చూస్తూనే ఉన్నాం. దురదృష్టం ఏమిటంటే అప్పట్లో పోలీసులే స్మగ్లర్లకు దారి చూపించేవారు. పవన్ కళ్యాణ్ 'ఆపరేషన్ అరణ్య' పేరుతో మన రాష్ట్రంలో ఉన్న అధ్వనులను ధ్వంసం చేస్తున్న వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ 'ఆపరేషన్ అరణ్య' ద్వారా ముఖ్యంగా ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారిపై ఉక్కుపాదం మోపనున్నాడు. అందుకు సంబంధించి అటవీ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసాడు. అంతే కాకుండా అటవీ భూములను ఆక్రమించిన వారిపై కూడా ఆయన చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ మొదలు పెట్టాడు. ఈ రెండు అంశాలలో ఇప్పటి వరకు చిన్నవాళ్లను టార్గెట్ చేసింది చాలు, ఇక నుండి పెద్దవాళ్ళను టార్గెట్ చేయాలనీ ఈ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేశాడు. ఈ ఆపరేషన్ ద్వారా ఆయన వన్య ప్రాణుల సంరక్షణ వైపు కూడా ప్రత్యేక ద్రుష్టి సారించాడు. అనేక ప్రాంతాల్లో ఏనుగులు అడవుల నుండి తప్పి పోయి జన సంచారం ఉన్న చోటుకి వచ్చి విధ్వంసం సృష్టించడం వంటివి మనం చాలానే చూసాము. అలాంటి పరిస్థితులను రాకుండా చేయడానికి ఆయన చర్యలు చేపట్టబోతున్నాడు.అంతే కాకుండా అటవీ భూములను విస్తరింపజేసి పచ్చదనం ఉట్టిపడేలా ఆయన పలు జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఓవరాల్ గా ఆయన పంచాయితీ శాఖలో ఎలాంటి విప్లవత్వమక మార్పులు తీసుకొచ్చాడో, అలాంటి మార్పులు అటవీ శాఖలో కూడా తీసుకొచ్చేందుకు ఫుల్ ఫోకస్ పెట్టాడు. ఇందులో ఆయన ఎంత వరకు సక్సెస్ అవుతాడో చూడాలి. అటవీ భూములను ఆక్రమించుకున్న వారిలో కేవలం వైసీపీ నాయకులు మాత్రమే కాదు, కూటమి నాయకులు కూడా ఉండొచ్చు. మరి వాళ్లపై కూడా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటాడా లేదా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. రాయలసీమ ప్రాంతం లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దందా ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ఆయనకీ ఎదురుగ నిలబడి పవన్ కళ్యాణ్ అతన్ని ఆటలను అరికట్టగలడా లేదా అనేది చూడాలి. ఒకవేళ అరికట్టగలిగితే పవన్ కళ్యాణ్ హిస్టరీ క్రియేట్ చేసిన వాడు అవుతాడు.

## ఈ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైంది

-మొదటిపేజీ తరువాయి

ఢంకా మోగించడంతో ఎన్డీయే శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు బీజేపీ కూటమికి శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, కూటమి పార్టీలకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..”2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. ప్రధాని మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. ఈ తరుణంలో ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్రస్థాయికి చేరతాయి.

ఢిల్లీ అభివృద్ధికి, ఆ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. ప్రధాని మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ఢిల్లీ ప్రజలు విశ్వసించారు. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అర్థం చేసుకున్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా కూటమిని ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో విజయానికి కారకులైన వారందరికీ హృదయపూర్వక అభినందనలు” తెలిపారు. హోంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధాని శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలకు ప్రజల మెప్పు ఉందని, నేటి విజయానికి అదే కారణమని పవన్ చెప్పారు. మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం అని పేర్కొన్నారు. ఈ గెలుపులో భాగస్వామ్యులైన వారందరికీ జనసేనాని అభినందనలు తెలియజేశారు.

## కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలి

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరయ్యే ప్రముఖులు అందరికీ స్వాగతం పలికేలా ఫ్లెక్స్ బ్యానర్లు, సమావేశం వివరాలను తెలిపే బ్యాక్ డ్రాప్ లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా సమావేశం జరిగే మందిరాన్ని రకారకాల పూల కుండీలతో అందంగా అలంకరించాలన్నారు. సమావేశానికి సహాజరయ్యే ప్రముఖులు అందరికీ ఎక్కడ ఏ విధంగా భోజనాల ఏర్పాట్లు చేయాలి, సమావేశం జరిగే సమయంలో కాఫీ, టీ, స్నాక్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశాలపై అధికారులకు ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. సాధారణ పరిపాలనా శాఖ ప్రొటోకాల్ డైరెక్టర్ టి.మోహన్ తో పాటు ఐ.టి., ఐ%డ%పిఆర్ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చైనా ఛాంగే మిషన్

**న్యూఢిల్లీ :** చంద్రునిపై అన్వేషణకు సంబంధించి చైనా మరింత ముందుకు దూసుకెళుతోంది. ముఖ్యంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై నీటి నిల్వల కోసం స్మార్ట్ రోబోటిక్ 'ఫ్లయర్ డిటెక్టర్'ను పంపేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో వెల్లడించింది. భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలు, మానవ స్థావరాల ఏర్పాటు కోసం చైనా ఇప్పటికే అనేక మిషన్లను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోంది.చైనా 2026లో చేపట్టనున్న ఛాంగే-7 మిషన్‌లో భాగంగా ఈ ఫ్లయింగ్ రోబో డిటెక్టర్‌ను చంద్రునిపైకి పంపనుంది. దీనితో పాటు ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ కూడా ఈ మిషన్‌లో ఉండనున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువంపై గడ్డకట్టిన మంచు (ఫ్రోజెన్ వాటర్) ఉన్న ప్రాంతాలను కనుగొనడం, ఆ నీటి ప్రయాణ మార్గాలను విశ్లేషించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం.ఈ మిషన్ ద్వారా చంద్రునిపై నీరు ఉన్న ప్రదేశాలను ఖచ్చితంగా గుర్తిస్తే, భూమి నుంచి నీటిని అక్కడికి తరలించాల్సిన అవసరం తగ్గిపోతుంది. దీని వల్ల వ్యయ భారం గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతేకాదు, భవిష్యత్తులో చంద్రునిపై మానవ నివాసాల ఏర్పాటుకు ఇది కీలక ముందడుగు కానుంది. అంతర్జాతీయంగా చంద్ర, అంగారక అన్వేషణల్లో చైనా అత్యంత శక్తివంతమైన పోటీదారుగా ఎదుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.ఈ రోబో అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రూపొందించబడింది. ఇది గాల్లోకి ఎగిరిన తర్వాత డజన్ల కొద్దీ మైళ్లు ప్రయాణించగలదు. ఎగువ-దిగువ ప్రాంతాల్లో కూడా ఇది సులువుగా ల్యాండ్ అవ్వగలదు.ఎగుడుదిగుడు ప్రాంతాలపై సాఫీగా ప్రయాణించేందుకు ప్రత్యేకమైన కాళ్లు అమర్చారు. నాలుగు ఇంధన ట్యాంకులు, చిన్న థ్రస్టర్లు అమర్చారు. దీని టేకాఫ్, ల్యాండింగ్ అత్యంత సులభతరం చేశారు. మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించారు.ఈ రోబో ఎలా పనిచేస్తుందో వివరిస్తూ ప్రాజెక్ట్ డిప్యూటీ చీఫ్ డిజైనర్ టాంగ్ యూహువా మాట్లాడుతూ, “మనిషి ఎత్తైన ప్రదేశం నుంచి దూకినప్పుడు కాళ్లను కొంచెం మడతపెట్టుకుంటాడే, ఇదీ అలాగే కదలుతుంది. కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో కూడా ఇది స్వేచ్ఛగా తిరగగలదు” అని తెలిపారు.భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలతో పాటు మానవ స్థావరాల ఏర్పాటు చేయాలని చైనా భావిస్తోంది. ఇందుకోసం మూల??త సేవలు, నీటి వనరులు, నివాస ఏర్పాటుకు అవసరమైన క్షేత్రస్థాయి పరిశోధనలు ఇప్పటికే చేపట్టింది. 2026లో ఛాంగే-7 మిషన్ విజయవంతమైతే, చంద్రునిపై స్థిరమైన మానవ నివాసాలకు మార్గం సుగమమవుతుంది.చంద్రునిపై నీటి వనరుల గురించి ఖచ్చితమైన సమాచారం లభిస్తే, భవిష్యత్తులో అంగారక అన్వేషణను కూడా మరింత వేగంగా కొనసాగించవచ్చు. అందుకే, చంద్రునిపై స్థిరమైన స్థావరం ఏర్పాటు చేయడం ద్వారా అంగారక యాత్రల వ్యయాన్ని తగ్గించుకోవాలని చైనా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రాజెక్ట్ చీఫ్ డిజైనర్ వూ వెరెన్ మాట్లాడుతూ, “ఛాంగే-7 మిషన్ భారీ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీన్ని మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించాం. ఇది భవిష్యత్తు చంద్ర అన్వేషణకు అత్యంత ముఖ్యమైన మిషన్” అని వ్యాఖ్యానించారు.చైనా ఇప్పటికే తన సొంత తియాన్‌గాంగ్ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. అంతేకాకుండా, అక్కడ వ్యోమగాములను పంపించి ప్రయోగాలను కూడా విజయవంతంగా నిర్వహించింది. ఇప్పుడు చంద్రుడిపై మరింత విస్తృతంగా పరిశోధనలు చేయాలని చూస్తోంది.

## మంత్రి సుభాష్‌కు డేంజర్ బెల్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికలు పూర్తయ్యి ఫలితాలు వెలువడ్డాక అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒకటే టాపిక్ నడిచింది.. అదృష్టం ఆయనదే అంటూ కేవలం పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రమే కాదు అన్ని వర్గాల్లోనూ ఈ మాట వినిపించింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రివర్గ ఏర్పాటులో మంత్రులు పేర్ల జాబితాలో అనూహ్యంగా ఆయనపేరు రావడం అదృష్టం అంటే మాములు అదృష్టం కాదు. మొత్తం మీద నక్కతోక తొక్కాడురా... అంటూ అన్ని వర్గాల ప్రజలు తెగ చర్చించుకున్నారు. పార్టీలోకి వచ్చి నెలరోజులు గడవకుండానే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఆపై ఎమ్మెల్యేగా గెలిచి, ఏకంగా మంత్రి పదవినే కొట్టేశారంటూ వస్తోన్న న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఎప్పటి నుంచో పార్టీలో సీనియర్లుగా ఉన్నవారికి సైతం దక్కని అవకాశం దక్కిన ఆయనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అందుకే సుభాష్‌కు మంత్రి పదవి దక్కడం చాలా మందికి మింగుడుపడని అంశంగా మారింది. ఇదిలా ఉంటే సుభాష్‌పై పలు ఆరోపణలు ఇటీవల కాలంలో వెల్లువెత్తుతున్నాయి. పార్టీ సభ్యత్వాలు, పట్టభద్రుల ఓటు నమోదు విషయంలో స్వయంగా చంద్రబాబు నుంచే అక్షింతలు పడటం తెలిసిందే. ఇప్పుడు అనుచరుల తీరు మంత్రి సుభాష్‌కు తలనొప్పిగా మారుతోంది. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వస్థలం అమలాపురం. ఆయన టీడీపీలోకి రాకముందు వైసీపీలో ఉన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన కొందరు యువకులు మంత్రి పేరు చెప్పుకుని దందాలు చేస్తున్నారు. పి.గన్నవరం మండల పరిధిలో ఇటీవల ఇసుక తవ్వకాలకు సంబంధించి ఓ వివాదంలో ఇదే జరిగింది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

# ప్రకాశం

## బెదిరింపు, దాడి కేసులో గడ్డం సుబ్బయ్య అరెస్ట్

### ఎస్ఐ సంపత్ కుమార్




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 8)

బెదిరింపు, దాడి కేసులో పుల్లలచెరువు మండలం సిద్దినపాలెం గ్రామానికి చెందిన గడ్డం సుబ్బయ్యను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని సిద్దినపాలెం గ్రామస్థులు నిర్మించుకున్న ఇల్లు, స్థలాలు, ప్రభుత్వ పాఠశాల ఉన్న స్థలం ఐటివరం రెవిన్యూ ఇలాకాలోని సర్వే నెంబర్ 296లోని 8.32 ఎకరాల భూమిని సిద్దినపాలెం గ్రామానికి చెందిన గడ్డం సుబ్బయ్య, కొల్లి వీర బ్రహ్మయ్య అనే ఇద్దరు వారి పేర్ల పై మోసపూరితంగా ఆన్‌లైన్ చేయించుకొని వాటిని యర్రగొండపాలెం మండల కేంద్రంలోని సహకార బ్యాంకులో తనఖా పెట్టి రుణం పొందారన్నారు. ఆ విషయం గ్రామస్థులు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. గ్రామస్థులు ఎస్పీ కి ఫిర్యాదు చేశారన్నవిషయం తెలుసుకున్న గడ్డం సుబ్బయ్య గురువారం ఉదయం తన మీదనే ఎస్పీకి ఫిర్యాదు చేస్తారా అని అదే గ్రామానికి చెందిన మాగులూరి లక్ష్మమ్మ అనే మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, బూతులు తిడుతూ, చంపుతానని బెదిరించి, దాడి చేయబోయా దాని మాగులూరి లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గడ్డం సుబ్బయ్యను అరెస్ట్ చేసి మార్కాపురం కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.

## ఊరూరా ఉగ్ర జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 8)

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి 52వ జన్మదిన వేడుకలు శనివారం ఊరూరా ఘనంగా నిర్వహించారు. కూటమి శ్రేణులు, ఎమ్మెల్యే వ్యక్తిగత అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కనిగిరి అమరావతి గ్రౌండ్‌లో 52 కేజీల కేక్ ను కట్ చేసి ఉగ్ర అభిమానులు వారి అభమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే నివాసంలో కుట్టు శిక్షణలో ఉన్న మహిళలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ఉగ్ర నిండు నూరేళ్ళు, సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నా క్యాంటీన్‌లో ఉగ్ర జన్మదినం సందర్భంగా ప్రత్యేక భోజన వసతి కల్పించారు. హనుమంతునిపాడు మండలంలో ఉగ్ర జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉగ్ర అభిమానులు, యువత రక్తదానం చేశారు. మండల కేంద్రమైన పీసీపల్లిలోని కస్తూరిబా పాఠశాలలో బాలికలు హ్యాపీ బర్త్‌డే ఉగ్ర సార్ అంటూ, కస్తూరిభా పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉగ్ర అంకుల్ కు జన్మదిన శుభాకాంక్షలు అంటూ విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక నాయకులు పులి ప్రతాప్‌రెడ్డి, జి సత్యంరెడ్డిల ఆధ్వర్యంలో పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సచివాలయంలో పని చేసే పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు వీరపనేని పెద్దన్న, ఉండేల పిచ్చిరెడ్డి, రామయ్యల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాలు చేశారు. ప్రతి పల్లెలో ఉగ్రన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరకంగా పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. కనిగిరి అభివృద్ధి ప్రధాత డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని జిల్లా నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు.





4

## సౌర విద్యుత్ దిశగా అడుగులు వేయాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)

సౌర విద్యుత్ దిశగా ప్రజలు అందరూ ముందుకు అడుగులు వేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. నగరంలోని 15వ డివిజన్ పరిధిలోని అన్నవరప్పాడు 2వ లైన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రూజన్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ జిల్లా కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమాన్ని విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కు ట్రూజన్ సోలార్ ఎనర్జీ సిస్టమ్ ఏండి అనిల్, జిల్లా డీలర్ బలరామ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ సన్ టెక్ కంపెనీకి చెందిన ట్రూజన్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ కార్యాలయాన్ని ఒంగోలు లో ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ భారం అధికంగా ఉండడం వల్ల ప్రజలు సౌర విద్యుత్ పై దృష్టి సారిస్తున్నారు అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సౌర విద్యుత్ దిశగా ముందుకు వెళుతున్నాయి అని అన్నారు. 78వేలా రాయితీతో ప్రభుత్వం ఈ పథకాన్ని అందిస్తున్నాయి అని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంస్థ ఎండి 2 లక్షల మంది ఖాతాదారులకు కలిగిన సంస్థ ట్రుజన్ అని అన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా సోలార్ ఎనర్జీ సిస్టమ్ ను నిరంతరం పర్యవేక్షణ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతపల్లి గోపి, బండారు మదన్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.






## కోటప్పకొండ శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

భక్తులకు ట్రాఫిక్, శానిటేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

గత ఐదేళ్లలో కోటప్పకొండ పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యింది

కోటప్పకొండను అభివృద్ధి చేసిన ఘనత కోడెలదే

రానున్న రోజుల్లో కోటప్పకొండను

మరింత అభివృద్ధి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది

పల్నాడు ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, పల్నాడు బ్యూరో ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 8)

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా జరిగే తిరునాళ్లకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని శనివారం దర్శించుకున్న ఆయన (తరువాయి 4లో...)

## మామూళ్ళ మత్తులో తూనికలు, కొలతల అధికారులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)

జిల్లా కేంద్రంలోనే తూనికలు, కొలతల శాఖ అధికారులు మామూళ్ళ మత్తులో మునిగి తేలుతున్నారు. మామూళ్ళు తీసుకోవడంతో తనిఖీలు కూడా చేయలేని స్థితిలోకి వెళ్ళిపోయారు. శనివారం పెట్రోలు బంకులో జరిగిన ఓ సంఘటన అధికారుల తీరుకు అద్దం పడుతుంది. నగరంలోని అద్దంకి బస్టాండ్ కొనిజేటి పెట్రోల్ బంకులో ఓ ద్విచక్ర వాహనదారుడు రూ.410లు పెట్రోల్ కొట్టించుకోగా కేవలం రూ.300 పెట్రోలు మాత్రమే వచ్చింది. వాహనదారుడికి అనుమానం వచ్చి బంకు వారిని నిలదీశాడు. కొట్టిన పెట్రోలును బయటకు తీయించిన వాహనదారుడు పెట్రోల్ కొడుతున్న మిషన్‌లో, రీడింగ్‌లో కూడా మోసం జరుగుతుందని వీడియోలు తీసి మీడియాకు వివరించాడు. నగర నడిబొడ్డున ఉన్న పెట్రోలు బంకులోనే ఇలా జరుగుతుంటే ఇక మిగిలిన పెట్రోలు బంకుల్లో పెట్రోలు వల్ల ప్రజలు ఏ విధంగా మోసపోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా తూనికలు, కొలతల శాఖ అధికారులు మామూళ్ళ మత్తు వీడి తనిఖీలు నిర్వహించి ప్రజల జేబులకు చిల్లులు పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మరి ఆ దిశగా అధికారులు పని చేస్తారో లేక మా వాహనాలకు సక్రమంగానే పెట్రోలు వస్తుంది, పైగా మామూళ్ళు కూడా వస్తున్నాయని మౌనంగా ఉంటారో వేచి చూడాలి మరి....! (తరువాయి 4లో...)







## ఐ లవ్ ఒంగోలు చెప్పిన ఆర్జీవి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)

పోలీసుల విచారణ అనంతరం హైదరాబాద్‌కు సినీ దర్శకులు రాంగోపాల్ వర్మ తిరుగుపయనమయ్యారు. అనంతరం ఆయన శుక్రవారం రాత్రి ట్విట్టర్‌లో ఐ లవ్ ఒంగోలు, ఐలవ్ ఒంగోలు పోలీస్ అని పోస్టు చేశారు. ప్రస్తుతం ఆ పోస్టు సైతం వైరల్ అయ్యింది.... ఈ కేసు మరువక ముందే మరో కేసులో పోలీసులు నోటీసులు జారీ చేశారు.




# ఊరూరా ఉగ్ర జన్మదిన వేడుకలు










## వివాహ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 8)

మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన అమరనేని వెంకటాద్రి నాయుడు కుమార్తె లోక పావని, విక్రమ్ చౌదరి వివాహం అలవారి కళ్యాణ మండపం జరగగా హాజరయ్యారు. ఉలవపాడు మండలం కరేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పొలుబోయిన శ్రీనివాసులు కుమారుడు గౌతమ్, భవాని వివాహ కరేడు గ్రామంలో జరగా కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన వధూవరులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, అమరనేని రాములు, కోటంగారి బాలమురళి ఉలవపాడు టిడిపి నాయకులు రాచగల్లు శివకుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కోటప్పకొండ శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్







ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఫిబ్రవరి 26వ తేదీ జరిగే కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. దర్శనం క్యూలైన్లను పరిశీలించి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా భక్తులకు దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అదే విధంగా పారిశుద్ధ్యం, తాగునీరు నిర్వహణను పర్యవేక్షించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. కొండ పైకి వెళ్లే మార్గంలో ఉన్న పిల్లల పార్క్, జంతు ప్రదర్శన శాల, బోటింగ్ పాయింట్లనూ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పరిశీలించారు.

**కోటప్పకొండను అభివృద్ధి చేసిన ఘనత కోడెలదే :** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దేవాలయ నిర్వహణ అస్తవ్యస్తమై భక్తులకు దర్శనం కూడా ఇబ్బందిగా మారిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. భక్తులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటుతో పాటు పిల్లల పార్క్, జంతు ప్రదర్శన శాల, బోటింగ్ పాయింట్లకు వెంటనే మరమత్తులు చేయించాలన్నారు. మహా శివరాత్రి ఏర్పాట్లతో పాటు త్రికోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని కూడా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

**కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో జరిగే మహా శివరాత్రి తిరునాళ్లు... :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందినవి అని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి లక్షలాదిగా భక్తులు తరలివస్తారని దానికి అనుగుణంగానే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోటప్పకొండ పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యిందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కోడెల శివప్రసాద్ రావు కోటప్పకొండను అభివృద్ధి చేశారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. మరలా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కోటప్పకొండకు పూర్వ వైభవాన్ని తెస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, అరవింద్ బాబులతో పాటు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.



## మామూళ్ళ మత్తులో తూనికలు, కొలతల అధికారులు

## విచ్చలవిడిగా గ్రావెల్ దందా

### అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అమ్ముకుంటున్న ఎర్ర బంగారం (గ్రావెల్)




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఫిబ్రవరి 8)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట దొరవారి సత్రం మండలాల పరిధిలో ఉన్న ఎర్ర బంగారం(గ్రావెల్ )ను కంపెనీలకు, లేఔట్‌లకు అమ్మి భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇసుక ఉచితంగా ఇచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న, గ్రావెల్ కు మాత్రం అడ్డుకట్ట వేయలేక పోతుంది. నాయకుల అండదండలతో ఖనిజ సంపదకు అనుమతులు లేకపోయినా మమ్మల్ని ఎవరూ ఆపలేరు దమ్ముంటే ఆపండి అని అటు పోలీసులకు ఇటు అధికారులకు సవాల్ విసురుతున్నారు. కొంతమంది నాయకులు పట్టపగలే కాలంగి గదిలో జెసిపి సహాయంతో మట్టిని తరలించకపోతున్న అటు అధికారులకు గానీ, ఇటు పోలీసులకు గాని కనబడలేదా లేదా అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇలా అక్రమంగా అనుమతులు లేకుండా తరలించకపోతున్న గ్రావెల్ మరియు మట్టి మాపియా కి అడ్డుకట్ట వేయకపోతే ప్రభుత్వానికి కచ్చితంగా చెడ్డ పేరు వస్తుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీస్ యంత్రాంగం స్పందించి అక్రమంగా తరలించకపోతున్న గ్రావెల్ మరియు మట్టికి అడ్డుకట్ట వేయాలని ప్రజలు తెలియజేస్తున్నారు.

## ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 8)

మండలంలోని కరేడు పంచాయతీలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ ను శనివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాస్టల్లో సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు.. హాస్టల్లో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు ఎప్పుడైనా తనను ఫోన్లో ఫిర్యాదు చేయవచ్చని వారికి తన యొక్క మొబైల్ నెంబర్‌ను మొబైల్ నెంబర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ప్రగ్యానంద సరస్వతి (బాలస్వామి జీ) వారి పట్టాభిషేకంలో శిద్దా లక్ష్మీ పద్మావతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)



పెనుగొండ, ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అఖిలభారత వాసవి పెనుగొండ ట్రస్ట్ (శాంతిధామ్) పెనుగొండ క్షేత్ర పీఠాధిపతిగా పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి( బాల స్వామీజీ) వారి పీఠాధిరోహణ పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవధ్యక్షురాలు శిద్దా లక్ష్మీ పద్మావతి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ బాలస్వామిజీ వారికి పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపి శ్రీశ్రీశ్రీ బాలస్వామిజీ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అఖిలభారత శ్రీ వాసవి పెనుగొండ దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ పీఎం గోవిందరాజులు లక్ష్మీ పద్మావతిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి విచ్చేసిన ఆర్యవైశ్య మహిళలు లక్ష్మీ పద్మావతితో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా లక్ష్మీ పద్మావతి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. శ్రీ బాల స్వామీజీ వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని లక్ష్మీ పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు, ఆర్యవైశ్య ప్రముఖులు రావిపూడి లక్ష్మీనారాయణ, ఏల్చూరి బాలకొండలరావు దంపతులు, వంక శ్రీను, చుండూరి ఉమామహేశ్వరరావు, ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.



## వైసీపీ జిల్లా సెక్రటరీ అక్టివిటి సభ్యులు సింగా ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 8)

దోర్నాల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగా ప్రసాద్‌ను జిల్లా సెక్రటరీ ఆక్టివిటీ సభ్యులుగా నియమిస్తూ వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సింగా మాట్లాడుతూ నా పై నమ్మకంతో జిల్లా సెక్రటరీ గా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ నా పై ఇంకా బాధ్యత పెంచినందుకు, పార్టీ కోసం కష్టపడి, మండలంలో పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కష్ట పడి పని చేస్తానని ఆయన అన్నారు. మండలంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన వారికి అండగా ఉంటానన్నాడు.

# కావలిలో జిల్లా కలెక్టర్ ఆనంద్ పర్యటన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 8)

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు. కావలి ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఐ లవ్ యు కావలి సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యేతో కలిసి సెల్ఫీ ఫోటో దిగారు కలెక్టర్ ఆనంద్. ఎమ్మెల్యే కృష్ణా రెడ్డి ఐ లవ్ యు కావలి సెల్ఫీ పాయింట్‌ను చాలా గొప్పగా తీర్చిదిద్దారని కితాబు ఇచ్చారు. కావలి వెంగళరావు నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిలు. కొత్త శివాలయం నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు రూ.1.60 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ ఓ ఆనంద్, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు.









## జాతీయస్థాయి ఆటోల పోటీకి ఎంపికైన విద్యార్థులకు ఆర్థిక సాయం

పందిటి హరీష్





(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 8)

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శనివారం కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా జాతీయస్థాయి ఆటల పోటీలలో ఎంపికైన విద్యార్థులకు రూ.14000లు ఆర్థిక సహాయం పట్టణ యూత్ అధ్యక్షుడు, కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు, ఫోర్ మెన్ కమిటీ మెంబర్ పందిటి హరీష్ అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గుత్తి రమణయ్య, పిఈటి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పందిటి హరీష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉత్తమ విద్యని అభ్యసించి మంచిగా ఆటల పోటీలో రాణించాలని వారి ప్రతిభని కనబరుచుకుంటారని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పందిటి హరీష్ కోరారు. ఈ కార్యక్రమంలో రామస్వామి , గుత్తి రమణయ్య, గుత్తి కొండలరావు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 8)

హనుమంతునిపాడు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరానికి యువకులు, టిడిపి కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు సానికోమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే ఉగ్ర జన్మదినం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించిందని యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు.

## కంభం పట్టణంలో పోలీసింగ్ నిర్వహించిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 8)

కంభం పట్టణంలో పోలీసులు పోలీసింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసి బస్టాండ్ , చౌక్ సెంటర్‌లలో రహదారులను ఆక్రమించి ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తున్న పండ్ల వ్యాపారుల బండ్లను చిరు వ్యాపారులను తొలగించారు. చాలా రోజులుగా రహదారులకు ఇరువైపులా తోపుడు బండ్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరువ్యాపారుల వలన ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతున్నందున రోడ్లకు ఇరువైపులా ఇలా తోపుడు బండ్లు పెట్టుకోవడం వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని పండ్ల వ్యాపారులకు పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## 14న మెగా జాబ్ మేళా

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 8)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీడ్ ఆప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం యర్రగొండపాలెం నందు నిర్వహించబోతున్న మెగా జాబ్ మేళా కార్యక్రమం యొక్క ప్రచార గోడపత్రికలను విడుదల చేశారు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీడ్ ఆఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన 20 కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం యర్రగొండపాలెం నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంనకు యర్రగొండపాలెం నియోజకవర్గం, జిల్లాలోని పదవ తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 సంవత్సరముల నుంచి 30 సంవత్సరముల మధ్య గల నిరుద్యోగ యువతీ, యువకులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు జీతం 12,000 నుంచి 20,000 వరకు ఇవ్వబడుతుందని, అదేవిధంగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా క్రింద తెలుపబడిన వెబ్సైట్ లింక్ నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు. పూర్తి వివరాలకు వై మహేష్ 6302220609, ఎన్ విజయ కుమారి 9553945387 నెంబర్లను సంప్రదించాలన్నారు.



## మండలంలో పదవులు పొందిన వైసీపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 8)

మండలంలో ప్రకాశం జిల్లా వైసీపీ నిర్మాణ (సంస్థగత) కార్యదర్శిగా మన్నెం చిన్న వెంకటేశ్వర్లు, జిల్లా వైసీపీ కార్యచరణ కార్యదర్శిగా కాటా మాధవరావు, వైసీపీ కొండపి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులుగా పలనాటి వెంకటేశ్వర్ రెడ్డి నియమితులైన వారికి మండల వైఎస్ఆర్సిపి నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు. వీరు మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో మాకు పదవులు ఇచ్చినందుకు మేము చిత్తశుద్ధితో మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు. మాపై నమ్మకం తో ఈ పదవులు ఇచ్చినందుకు మాజీ మంత్రివర్యులు కొండపి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా ఇంచార్జ్ కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు వైఎస్ఆర్సిపి పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు.







## జిల్లా వైసిపి సెక్రటరీగా ఆక్టివిటీగా ఎన్నికైన దోమకాల

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 8)

పుల్లలచెరువు మండల వైసీపీ నాయకులు దోమకాల వెంకటేశ్వర్లుకి ప్రకాశం జిల్లా సెక్రటరీ ఆక్టవిటీగా నియమిస్తూ వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ప్రకాశం జిల్లా సెక్రటరీగా ఆక్టవిటీగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.పార్టీ నాపై బాధ్యత పెంచినందుకు, పార్టీ కోసం కష్టపడి, మండలంలో పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కష్ట పడి కృషి చేసి కషితో పని చేస్తానని ఆయన అన్నారు. మండలంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన వారికి అండగా ఉంటానన్నారు. అనంతరం ప్రకాశం జిల్లా సెక్రటరీ ఆక్టవిటీగా ఎన్నికైన దోమకాల వెంకటేశ్వర్లు కు వైసిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.





## పీఎం ఆదర్శ గ్రామ్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.20 లక్షలను రూ.50 లక్షలకు పెంచాలి

### పీఎం ఏజేఏవై కింద మంజూరైన సంక్షేమ వసతి గృహాలకు త్వరితగతిన నిధులు విడుదల చేయాలి

### డిల్లీలో పీఎంఏజేఏవై పథకం పై జరిగిన సమన్వయ సమావేశంలో కేంద్రాన్ని కోరిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)

భారతదేశంలోని షెడ్యూల్డ్ సామాజిక వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తీసుకువచ్చిన ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజనకు సంబంధించి ఢిల్లీలో శనివారం జరిగిన సమన్వయ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ప్రస్తుతం పీఎం ఆదర్శ గ్రామ్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.20 లక్షల ను రూ.50 లక్షలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన శాఖ సంబంధమైన నిధులు విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం షెడ్యూల్ వర్గాల ప్రజలకు సంక్షేమం అందించే దిశగా ముందుకు వెళ్తుందని ఈ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. పిఎం ఏజెవై కింద మంజూరైన సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు త్వరితగతిన నిధులు కూడా విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కేంద్రాన్ని కోరారు. ఆయన విజ్ఞప్తికి కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి తెలిపారు.

# బిజెపి గెలుపుతో అంబరాన్నంటిన సంబరాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)

ఇటీవల ఢిల్లీ శాసనసభకు జరిగిన ఎన్నికలలో బిజెపి 27 సంవత్సరాలు తర్వాత విజయ దుందుభి మోగించి అఖండ విజయం చేకూర్చిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం ఒంగోలులో చర్చి సెంటర్లో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వై.సీ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు , నాయకులు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ 27 సంవత్సరాలు తర్వాత తిరిగి ఢిల్లీలో బిజెపి విజయదుందుభి మోగించిందని గత 11 సంవత్సరాలు కేజ్రీవాల్ ఆప్ ప్రభుత్వము ఢిల్లీలో ఎలాంటి అభివృద్ధి లేకుండా దేశ రాజధాని ఎంతో వెనుకబడి పోయిందని. చీమల పుట్టలో పాము చేరినట్లు అన్నా హజారే ప్రారంభించిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని ఆ ఉద్యమాన్ని నీరుగార్చి అన్నా హజారే మాటను లెక్కచేయకుండా రాజకీయ పార్టీని స్థాపించి 11 సంవత్సరాలు కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా అనేక అవినీతి ఆరోపణ ఎదుర్కొంటూ కొట్లాది రూపాయల అవినీతికి పాల్పడి ఈరోజు చిత్తుచిత్తుగా ఓడిపోయారన్నారు. కేజ్రీవాల్ అర్బన్ నక్సలైట్‌గా తయారై జాతీయ వాదానికి వ్యతిరేకముగా దేశ వ్యతిరేక శక్తులకు ముఖ్యముగా ఖలిస్తాన్ తీవ్రవాదులకు మద్దతు తెలుపుతూ దేశ వ్యతిరేక కార్యక్రమాలు తలపెట్టాడు. కనుకనే ఢిల్లీ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని విమర్శించారు. ఇంత విజయానికి కారకులైన డిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాకినేని అమరసింహ, రాయపాటి అజయ్ కుమార్, డి. శివాజీ యాదవ్.బి విజయ రావు .శ్రీ లక్ష్మి , పి.మోజి,సీతారామయ్య ,కాటా రాధాకృష్ణమూర్తి , ఆంజనేయులు, నాగేంద్రయాదవ్ , దామోదర్, ఏ. అనిల్ ,కటారి సుధాకర్ ,తిరుమల శెట్టి శ్రీరాములు, కోలా వాసు బాబు, డాక్టర్ కొమ్మి నరసింహారావు సంజీవ్ కుమార్ ,పి. మధు యాదవ్,కే. రవి యాదవ్, గుర్రం రంగనాథ్, గుర్రం సత్యనారాయణ ,శివ శ్రీనివాసరావు, సురేష్ విజయ్ మోడీ ,బి. తిరుమల,పెట్లూరి ప్రసాదరావు. పర్వత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





# చంద్రబాబు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 8)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. శనివారం చిల్డ్రన్ పార్కు సమీపంలోని రాంజీ నగర్ లో తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థను అద్భుతమైన వ్యవస్థగా తీర్చిదిద్దారన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న నెపంతో రాష్ట్రంలో 12 వేల స్కూళ్లను రద్దు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. గత ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. చంద్రబాబు నాయుడు 100 సంవత్సరాలు సీఎంగా ఉన్న విద్యా వ్యవస్థను ఎటువంటి మార్పు చేయలేదన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి విద్యా విప్లవంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దారన్నారు. జగన్మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో 117 జీవోను తీసుకుని వచ్చి విద్యా వ్యవస్థను మార్పు చేసే దిశగా పయనిస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ 117 జీవోను రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రీతి శుక్రవారం యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసేవారన్నారు ఎట్టకేలకు ఈ ప్రభుత్వం 117 జీవోను రద్దు చేసిందని ఆయన ఆరోపించారు. దేశం ప్రభుత్వంలో పంచాయతీకి ఒక ప్రైమరీ స్కూలు పెడతామని అంటున్నారని అలా పెడితే రాష్ట్రంలో 22 వేల ప్రైమరీ స్కూళ్లు మూతపడతాయి అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు అమ్మఒడి, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకొని వచ్చారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అవన్నీ రద్దు చేశాయన్నారు. తాను ముఖ్యమంత్రి అవ్వడంతోటే డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగ సమస్యను తీరుస్తామని తొలి సంతకం చేశానన్నారు. ఇంతవరకు దాని ఊసే పట్టించుకో లేదని ఆయన ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేందుకు సూపర్ సిక్స్ పథకాలు పెడుతున్నామని ప్రజల్లోకి వెళ్లి ముఖ్యమంత్రి పదవి చేపట్టారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రంలో అమలు కావడం లేదని ఆయన ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొటికల అంకాలమ్మ అకాల మృతికి పలువురి సంతాపం

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 8)




మండలంలోని ముప్పళ్ళపాడు గ్రామ ఆశా కార్యకర్త కొటికల అంకాలమ్మ అకాల మృతికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకులు అంకాలమ్మ పార్థివ దేహానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. అనంతరం సంతాపాన్ని వ్యక్తపరిచారు. వీరి కుటుంబానికి సానుభూతిని తెలియపరిచార. సంతాపాన్ని వ్యక్తపరచిన వారిలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు లక్ష్మీదేవి చాముండేశ్వరి, కత్తి రూతమ్మ, మేళం గురవమ్మ ,కొదమల్ల రోతమ్మ, రజిని, చిన్నమ్మి, ప్రశాంతి ,బాల చెన్నమ్మ ,ప్రమీల ,రోహిణి ,సుభాషిని, దేవమ్మ ,స్వర్ణలత, విజయ, కుమారులు ఉన్నారు. ఈ సందర్భంగా బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంకాలమ్మ విధి నిర్వహణలో అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా సమాచారం అందటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు హాస్పిటల్‌కు తరలించగా ఆరవ తేదీ ఒంగోలు హాస్పిటల్ నందు మరణించడం జరిగిందన్నారు. మృతురాలి కుటుంబానికి మట్టి ఖర్చులు కింద 15000 మృత్యునికి నష్ట పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఆశా వర్కర్ గా తిరిగి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా వీరు విజ్ఞప్తి చేశారు . ఆశా వర్కర్లను ప్రభుత్వం చాకిరి చేయించుకుంటుందే తప్ప వారికి ఉద్యోగ భద్రత గాని రిటైర్మెంట్ బెనిఫిట్స్ గాని ప్రమాద బీమా సౌకర్యం గాని కల్పించకపోవడాన్ని ఈ సందర్భంగా తప్పుపట్టారు . ఆరుగాలం కష్టం చేసి చాలీచాలని వేతనంతో కనీసం కడుపునిండా తిండి కూడా తినలేని పరిస్థితిలో ఆశ వర్కర్లు ఉన్నారని, ఇలా జరగరానిది ఏదైనా జరిగితే వారి కుటుంబాలు వీధిపాలవుతున్నాయని ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి భరోసా నేటితో కల్పించడం లేదని, ఇకనైనా ఓటమి ప్రభుత్వం ఆలోచించి ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## దోర్నాలలో ప్రజా దర్బార్

### ఎరిక్షన్ బాబుకి సమస్యలను చెప్పుకున్న ప్రజలు

### సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)

దోర్నాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోని ఆర్డీటీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, దోర్నాల మండల ప్రజలు తమ తమ సమస్యలను ఎరిక్షన్ బాబుకి విన్నవించుకున్నారు. అక్కడే ఉన్న అధికారులకు ప్రజల సమస్యలను పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. పింఛన్, స్థలాలు, రెవిన్యూ, పంచాయతీ సమస్యలు అధికంగా వచ్చాయి. వారం రోజుల వ్యవధిలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఎరిక్షన్ బాబు కోరారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదినం సందర్భంగా పల్లకి మోసిన దారపనేని

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 8)

కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా నరవాడ గ్రామంలో వెలసి ఉన్న జగన్మాత శ్రీ శ్రీ శ్రీ వెంగమాంబ అమ్మవారి పల్లకిని శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, టి ఎన్ ఎస్ వి జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు భక్త బృందం తాళ్లూరు శ్రీనివాసులు, తాళ్లూరు రమాదేవి , తాళ్లూరు స్నేహ, తాళ్లూరు సౌజన్య తాళ్లూరు సుఖేష్ మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి పల్లకి మోశారు. కనిగిరి నియోజకవర్గం అహర్నిశలు అభివృద్ధి వైపు పయనింప చేస్తూ, నిత్యం ఉచిత వైద్య శిబిరాలతో వృద్ధులకు ఆరోగ్యం పై భరోసా కల్పిస్తున్న శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వెంగమాంబ అమ్మవారి దేవస్థానంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేరు మీద దేవస్థానం ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేరుమీద వేదమంత్రాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అర్చకులు దారపనేని చంద్రశేఖర్, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, పోక నాయుడు బాబు లకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.







# నేడు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఆత్మకూరులో పర్యటన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 8)

రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరుకు చేరుకుని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆత్మకూరు టిడ్కో కాలనీలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేయనున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి మంత్రి ఫరూక్ భూమి పూజ చేయనున్నారు. అనంతరం పంచాయతీరాజ్ అతిథి గృహానికి శంకుస్థాపన, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభ కార్యక్రమాల్లో మంత్రులతో కలిసి పాల్గొంటారు. బీసీ గురుకుల పాఠశాలలో పాత్రికేయుల సమావేశంలో పాల్గొని, బాలికలతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమాల్లో మంత్రి ఫరూక్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు ఆత్మకూరు నుంచి బయలుదేరి నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులతో సమావేశమవుతారు. సాయంత్రం ఐదు గంటలకు కలెక్టరేట్లో అధికారులతో సమావేశమవుతారు. అనంతరం ఆర్అండ్‌బి అతిథి గృహంలో సాయంత్రం 6.30 గంటలకు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం అవుతారు. రాత్రి 7 గంటలకు నంద్యాలకు బయలుదేరి వెళ్లనున్నారు.

# దేశ రాజధానిలో కమల వికాసం ఆప్‌ను తిరస్కరించిన ప్రజలు, బీజేపీకి ఘన విజయం

## బిజెపి జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 8)

దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు మార్పును కోరుకున్నారనీ ఆప్ పార్టీని ఖండించి, భాజపాకు విశ్వాసంతో ఓటు వేశారనీ బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం వెలువడిన ఎన్నికల ఫలితాలు, ఆమ్ ఆద్మీ పార్టీ అప్పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని స్పష్టంగా నిరూపించాయని ,అధికార పార్టీ వైఫల్యాలు, మోసపూరిత హామీలు, పాలనా దౌర్భాగ్యం నేపథ్యంలో, ఢిల్లీ ప్రజలు భాజపా నాయకత్వాన్ని గట్టిగా బలపరిచారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది అని ,ఆప్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేస్తోంది, కానీ భాజపా మాత్రం అభివృద్ధి, పారదర్శక పాలన, జాతి ప్రగతికి కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. ఢిల్లీ ప్రజలు భాజపాకు పట్టం కట్టడం భారత రాజకీయాల్లో గణనీయమైన మలుపు. ఈ విజయం ప్రజల ఆశయాల విజయంగా నిలుస్తుంది. భాజపా పాలన అంటే అభివృద్ధి, శుభపాలన, ప్రజా సంక్షేమం అందుకే దేశవ్యాప్తంగా ప్రజలు మోదీ నాయకత్వాన్ని నమ్ముతున్నారు.అని ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపుతో ఢిల్లీలో కొత్త రాజకీయ హోరును భాజపా సృష్టించిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజానీకానికి భాజపా తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# డబ్ల్యూసీఈహెచ్ అసోసియేషన్ రెండో మహాసభ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు , ఫిబ్రవరి 8)

ఒంగోలులోని ఆర్అండ్‌బి బంగ్లా నందు డబ్ల్యూసీఈహెచ్ అసోసియేషన్ రెండో మహాసభ ఎస్కే జాకీర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో జిల్లా బాడీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు రాష్ట్ర ఈసీ మెంబర్స్ హాజరయ్యారు. జిల్లా ప్రెసిడెంట్ జాకీర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ కే శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకటేశ్వరరావు, కోశాధికారిగా బి వాలేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్స్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఫొటో నెం. 47, 48

## ఎమ్మెల్యే ఇంటూరిని సత్కరించిన బాపనపల్లి సుబ్రహ్మణ్యం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 8)

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బాపనపల్లి సుబ్రహ్మణ్యం ఎన్నికైన సందర్భంగా శనివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం,





## అసంఘటిత రంగ కార్మికులను ఇ శ్రామ్ పథకంలో చేర్చాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె వెంకటసుబ్బయ్య




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)

అసంఘటిత రంగ కార్మికులందరిని ఇశ్రామ్ పథకంలో చేర్చి నిధులు కల్పించి కార్మికులందని భాగస్వాములని చేయాలనీ ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె.వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 10 గంటలకు సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం సయ్యద్ యాసిన్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధి గా రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, విశాఖ ఉక్కు కర్మాగార మనుగడకు ఇచ్చిన 11.400 కోట్లు కంటి తుడుపు చర్య మాత్రమేనని, స్వంత ఘనులు కేటాయించి సేయిల్‌లో విలీనం చేయాలనీ డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక హక్కులు పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని యూనియన్ల బాధ్యులు కార్మికులను విరివిగా యూనియన్ లో చేర్పించాలని, యూనియన్ లేని రంగాలలో కొత్త యూనియన్ లు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రెవేశ పెట్టిన ఇ.శ్రమ్ కార్డు కార్మికులరిని చేర్పించాలని కోరారు.యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు పథకం వివరాలు వివరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకటరావు, రాష్ట్ర హమాలీ కార్మిక ఉపాధ్యాక్షులు కె శుభాన్ నాయుడు, మార్కాపురం, కనిగిరి, వై పాలెం, కొండేపి, ఒంగోలు నగరంలోని అన్ని యూనియన్‌ల నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి విజయం పట్ల సంబరాలు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 8)

దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీలు ఎన్ని రకాల కుతంత్రాలు చేసినప్పటికీ అనేక విధానములైన అబద్దాలను ప్రచారం చేసినప్పటికీ ఢిల్లీ ప్రజలు నిజమైన అభివృద్ధిని ఇచ్చే పార్టీగా భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నందుకు భారతీయ జనతా పార్టీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

మొన్న జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు నేడు జరిగిన ఢిల్లీ ఎన్నికలు రేపు రాబోయే తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అభ్యర్థుల గెలుస్తారని భారతదేశాన్ని అగ్రదేశంగా నిలిపేందుకు భారతీయ జనతా పార్టీని సరైనదని ప్రజలు నమ్ముతున్నారని ఈ విజయం నిరూపించింది. ఈ సందర్భంగా ప్రజలకు మిఠాయిలు పంచి, టపాసులు కాల్చి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ యార్లగడ్డ లెనిన్, పట్టణ అధ్యక్షులు కోట వెంకట సుధాకర్, మాజీ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు, బండి వెంకటేశ్వర్లు, సుధా గణేష్, జిల్లా కార్యదర్శి గొడవర్తి సుజాత, యువ మోర్చా నాయకులు అంబటి వెంకటరెడ్డి, దేనువకొండ శ్రీహరి రాజు, జాన్ బాబు, గర్రె అనిల్, నిడమనూరు అంజయ్య, సీనియర్ నాయకులు అచ్యుత వెంకట మూర్తియ్య, గోళ్ల మస్తాన్‌రావు, చింతపల్లి గాలెమ్మ, దర్నాసి కోటయ్య, దేవతి చిన్న నరసింహారావు, దేశ వెంకట లక్ష్మీనారాయణ, గర్రె రామచంద్రరావు, అప్పల రాజా, కోట సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపుతో సంబరాలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 8)

ఢిల్లీలో ప్రధాన మోడీ నాయకత్వంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా శనివారం మన మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ విజయోత్సవ వేడుకలు దోర్నాల బస్టాండ్‌లో కేక్ కటింగ్ చేసి చాలా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మన ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షుడు శివారెడ్డి ప్రస్తుత అధ్యక్షుడు అయిన సిగ్గం శ్రీనివాసరావు, అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు, బొంతల కృష్ణ, శాసనాల సరోజిని, మద్దెల లక్ష్మీ, సతీష్ రామకృష్ణ, వాసవి ప్రియ, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగర్ కాలనీవాసులు సమస్యలు పరిష్కరిస్తా

### కాలనీవాసులతో ప్రజాదర్బార్ నిర్వహించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)

ఒంగోలు నగరంలోని విజయనగర్ కాలనీలో ఎన్జీవో వడ్డెరలకు సంబంధించినస్థల వివాద పరిష్కారానికి కృషి చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. విజయనగర కాలనీలోని స్థల వివాదం పై ప్రత్యేక ప్రజా దర్బారును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీవోలకు, వడియ రాజులకు ఇచ్చిన స్థల పరిశీలన కోసం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ విజయనగర్ కాలనీకి వచ్చిన సందర్భంగా పెద్ద ఎత్తున వడ్డెరలు తమకిచ్చిన పట్టాలను ఎమ్మెల్యే కి చూపించారు. పట్టాలు అయితే 60 మందికి ఇచ్చారు కానీ,తమకుఇంతవరకు పొజిషన్ చూపించలేదని వారు ఆరోపించారు. వడ్డెరలకు కొండ పక్కనే ఇస్తే చాలా ఇబ్బందిగా ఉంటుందని అక్కడ చదును చేసి ప్లాట్లుగా ఏర్పాటు చేసి తమ ఇళ్ల పట్టాలకు పొజిషన్ చూపించాలని అన్నారు. దీనికి ఎమ్మెల్యే వడ్డెరల పిలిచిన మూడు ఎకరాల స్థలంలో చదును చేసి పట్టాలవారీగా పొజిషన్ చూపించాలని ఆదేశించారు. ముందుగా పంచాయతీ సెక్రెటరీ పిలిచి ఎంతమందికి పట్టాలు ఉన్నాయో వారందరినీ ఎంక్వయిరీ చేయమని ఆదేశించారు. రెండు నెలల్లో ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని వారికి హామీ ఇచ్చారు. ఏసీపీ సుధాకరరావు, ఎంత చంద్రయ్య, డి ఇ యేసయ్య, సర్వేర్ ఆవుల శ్రీను, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సునీల్, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, బండారు మదన్, తదితరులను ఆదేశించారు.







# ప్రజా దర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 8)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం( ఎమ్మెల్యేలు క్యాంప్ కార్యాలయం)లో శనివారం "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలకు అర్జీలు ఎమ్మెల్యేకి సమర్పించారు. అప్పటికప్పుడే కొన్ని సమస్యలకు అధికారులు పరిష్కారం చూపి త్వరలోనే మిగతావి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి స్ఫూర్తి పొంది ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ప్రజలు చిన్న సమస్యలకే మంగళగిరికి వెళ్లకుండా ఇక్కడికిక్కడే పరిష్కారం చూపిస్తామని అన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, కొన్ని సమస్యలను ఇక్కడికిక్కడే పరిష్కారం చూపామని కొన్నిటికి త్వరలోనే అధికారులు పరిష్కారం చూపిస్తారని అన్నారు. పరిష్కారం కాని సమస్యలకు అక్కడే ప్రజలకు వివరించి చెప్పామని ఈ కార్యక్రమంలో అధికారులు అందరూ హాజరై సమస్యలకు పరిష్కారం చూపారని అన్నారు. ఇక ప్రతి శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న కూడా ఆ సమస్యలను తమ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. శనివారం జరిగిన ప్రజాదర్బార్‌లో మొత్తం 140 అర్జీలు వచ్చాయి. వాటిలో 49 అర్జీలు మార్కాపురం పట్టణం, 41 అర్జీలు మార్కాపురం మండలం, 31 అర్జీలు కొనకనమిట్ల మండలం, 19 అర్జీలు పొదిలి మండలం నుంచి వచ్చాయి.






## బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన జనసేన నాయకులు హల్చల్ జహీర్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 8)

ఓల్డ్ ప్రకాశం నాన్ మెడిలిస్ట్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పట్టణంలోని విశ్వశాంతి స్కూల్ ఆవరణలో శనివారం సాయంత్రం ప్రారంభించారు. పోటీలను జనసేన నాయకులు హల్చల్ జహీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారింభించారు. అనంతరం తొలి షాట్ కొట్టి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ పోటీలలో నిర్వహకులు రహిమాన్, నాగేశ్వరరావు, తిరుపతిరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.









# జిల్లా పదవులు పొందిన పలువురు నాయకులకు ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 8)

జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులుగా ఒంగోలు మూర్తిరెడ్డిని, జిల్లా జనరల్ సెక్రటరీగా కొప్పర్తి ఓబుల రెడ్డిని, జిల్లా సెక్రటరీ యాక్టీవిటి సభ్యులుగా సింగా ప్రసాద్ ని వైసీపీ అధిష్టానం నియమించిన సందర్భంగా వారిని శనివారం యర్రగొండపాలెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శాలువాలను కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి పదవులు దక్కుతాయని అన్నారు. పదవులు మరింతగా బాధ్యత పెంచుతాయని అన్నారు. ఈ తరుణంలో కార్యకర్తలకు అందరం అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికి, నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఇటీవల కాలంలో నియోజకవర్గంలోని నాయకులను అధిష్టానం గుర్తించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో వై పాలెం నాయకులు జబిఉల్లా, మూడమంచు బాల గురవయ్య, జెడ్పిటిసి విజయ్ భాస్కర్, ఎంపిపి కిరణ్ గౌడ్, మురారిపల్లి సర్పంచ్ ముసలారెడ్డి, వైపాలెం సర్పంచ్ అరుణాభాయి, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి, వైసిపీ నాయకులు భూమిరెడ్డి సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు రమణారెడ్డి, రోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

### ముస్లిం మైనార్టీలో అంతర్భాగమైన తమకు సమానంగా అన్నీ అవకాశాలు కల్పించాలి

### టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి దూదేకుల మస్తానయ్య

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 8)



ఎన్నికల హామీలలో భాగమైన దూదేకుల నూర్ భాషా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, దీని ద్వారా రాష్ట్రంలోని దూదేకుల నూర్ భాషా కులస్తులకు అభివృద్ధిలో న్యాయం జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబులు సత్వరమే దూదేకుల నూర్ భాషా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి, రాష్ట్ర దూదేకుల నూరు భాష సంఘం ఉపాధ్యక్షులు దూదేకుల మస్తానయ్య తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మస్తానయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలో అంతర్భాగమైన దూదేకుల నూరు బాస కులస్తులమైన మాకు అన్ని అవకాశాలు కోల్పోతూ వస్తున్నామని తద్వారా అభివృద్ధికి నోచుకోక చిన్నచూపు చూడబడుతూ వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దూదేకుల నూర్ భాషా కులస్తుల మీద వివక్షతతో వక్స్ బోర్డు, హజ్ కమిటీ, మైనార్టీ కమిషన్, మైనార్టీ కార్పొరేషన్ ఫైనాన్స్ వంటి ప్రాధాన్యత కలిగిన కమిటీలలో దూదేకుల నూర్ భాషా కులస్తులకు జనాభా ప్రాతిపదికన ప్రాధాన్యం లేక చిన్న చూపు చూడబడుతున్నామని అన్నారు. నేడు రాష్ట్రంలో సుమారు 20 లక్షల దాటి దూదేకుల నూర్ భాషా కులస్తులు జనాభా ఉందని అందుకు అనుగుణంగా ముస్లిం మైనార్టీలతో సమానంగా ప్రభుత్వ పథకాలు మైనార్టీ కార్పొరేషన్ రుణాలతో పాటు తదితర అన్ని అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దూదేకుల నూర్ భాషా కులస్తులు 99% తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా ఉన్నారని అందువలన గత ఎన్నికల వాగ్దానంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన దూదేకుల నూర్ భాషా కార్పోరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్ల నిధులు ఇస్తామని చెప్పినట్లు చేయడం ద్వారా దూదేకుల నూర్ భాషా కులస్తులకు న్యాయం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబులను ఈ సందర్భంగా కోరారు. అంతేకాకుండా నూర్ భాషా దూదేకుల కులస్తులకు జరుగుతున్న అన్యాయమును మీరు మాత్రమే సరిచేసి న్యాయం చేసి కాపాడగలరని కోరారు. ప్రశ్న 2025 జనాభా లెక్కల దామాషా ప్రకారం ముస్లిం మైనార్టీలతోపాటు దూదేకుల నూర్ భాషా కులస్తులకు సమానంగా 50 : 50 రేషియోలో అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులలో జరుగుతున్న అన్యాయమును సారి చేసి దూదేకుల నూర్ భాషా కులస్తులకు సమాన పదవులు ఇవ్వాలని కోరారు.

# ఇబ్బందుల్లో ఉన్న సంఘీలను
# ఆదుకోవడమే సంఘం లక్ష్యం

## రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి చెన్నుపల్లి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 8)**

జిల్లాలోని విశ్వబ్రాహ్మణ సంఘీయులు ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నట్లయితే అటువంటి వారిని ఆదుకోవడమే విశ్వబ్రాహ్మణ సంఘం లక్ష్యమని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి అన్నారు. శనివారం మర్రిపూడి గ్రామానికి చెందిన గట్టుపల్లి శ్రీనివాసులకు గత నెల నుండి అనారోగ్యం కారణంగా గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న తరుణంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయన్న విషయాన్ని సంఘం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జిల్లా సంఘం స్పందించి సంఘం గ్రూపులో వాట్స్ అప్ ద్వారా విషయాన్ని తెలియజేసి సభ్యుల సహకారం తీసుకొని దాతల నుండి వచ్చిన రూ.38,301లను గట్టుపల్లి శ్రీనివాసులు తల్లి గట్టుపల్లి అరుణమ్మకు జిల్లా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు కార్యాలయంలో నగదును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి మాట్లాడుతూ జిల్లా సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఇప్పటివరకు విద్యకు వైద్యానికి సంబంధించి సుమారు రూ.40 లక్షలను ఇబ్బందులలో ఉన్న మన సంఘీయులకు అందించామని తెలిపారు. మన సంఘీయులు విద్యకు వైద్యానికి సంబంధించి ఏ ఇబ్బందులు వచ్చినా జిల్లా సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం పొదిలిలోని ఆరామ క్షేత్రం ను పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ 20 లక్షల మంది విశ్వబ్రాహ్మణ సంఘాలు ఉన్నారని మాకు రావలసిన రాజకీయ దామాషా ప్రకారం రాజకీయ పదవులు కల్పించి సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరుతున్నామన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థలలో నామినేటెడ్ పదవులలో కూడా మా సంఘీలకు దామాషా ప్రకారం పదవులు కేటాయించాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారిని పొదిలి కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదు మూడీ రవి ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందుర్తి ఆంజనేయులు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రచార కార్యదర్శి ఈదుమూడి ప్రసాదు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల మల్లికార్జునరావు,కేకేమెట్ల మండల అధ్యక్షులు యద్దనపూడి వీరబ్రహ్మం, పొదిలి కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ రాజశేఖర్, కోశాధికారి గుత్తికొండ కళ్యాణ్, వడ్లమాని వీరనారాయణ, నూతక్కి నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్య సంఘీయులు, తదితరులు ఉన్నారు.





# హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదు

### ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
### పట్టణ సీఐ రాంబాబు




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 8)**

హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు,డ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాలు తప్పని సరిగా ఉండాలి, త్రిబుల్ రైడింగ్ మద్యం సేవించి వాహనం నడిపితే ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ రాంబాబు సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ రాంబాబు అన్నారు. బాపట్ల పట్టణంలో పాత బస్టాండ్ నందు శనివారం వాహన తనిఖీ నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదంలో ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి ఒక్క టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, ఎవరు గాయపడకూడదని సంకల్పంతో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

# శివకవి మల్లికార్జునరావు మెమోరియల్ పదో తరగతి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 8)**

స్థానిక పోలేరమ్మ గుడి వద్ద గల రేస్ ఇంటర్మీడియట్ కాలేజీ నందు మల్లికార్జున రావు మెమోరియల్ వారి ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ ఇంగ్లీష్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. నగరంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుండి 70 మంది హాజరయ్యారు. ముందుగా పరీక్షా పేపర్ ను రెస్ కాలేజీ డైరెక్టర్ రాజా, ఎస్ఎమ్ రావు మెమోరియల్ యాజమాన్యం శివకవి యామిని, నెల్లూరు జిల్లా సర్వ శిక్ష అభియాన్ సీఆర్‌పి ప్రసూనాంబ, సుబ్బారావు, మల్లికార్జున, ప్రజానాట్యమండలి మాజీ జిల్లా కార్యదర్శి గండవల్ల బాలకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర శాస్త్రి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వినోద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యామిని మాట్లాడుతూ శివ కవి మల్లికార్జునరావు మెమోరియల్ ఆధ్వర్యంలో విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. గెలుపొందిన విద్యార్థులకు 3వేలు, 2వేలు, 1 వెయ్యి రూపాయల ఆర్థిక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు ఎక్కువ మందిలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు.



# ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదిన సందర్భంగా వాటర్ ఫ్రిజ్ బహూకరించిన ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 8)**

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల (అంకాలమ్మ వీధి) నందు విద్యార్థుల సౌకార్యార్థం మంచి నీటి ఫ్రిజ్ ని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ బహుకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆకుపాటి వెంకటేష్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, ఇండ్ల నరసింహారావు, జైపాల్ రెడ్డి, గాడి మాలకొండయ్య, పుప్పాల రామ్మూర్తి, పాతపాటి బ్రహ్మనాయుడు, షేక్ చాంద్ బాషా, లక్కనబోయిన ఏడుకొండలు, గంజికుంట సుబ్రమణ్యం, సిద్ధవటం ఆదినారాయణరెడ్డి, కటకం భాను, రాగి ఏడుకొండలు, జి సుధాకర్, టీడీపీ నాయకులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, విద్యా కమిటీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.







# ఢిల్లీలో చిత్తుగా ఓడిన ఆమ్ ఆద్మీ పార్టీ




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 8)**

శనివారం ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని చిత్తుగా ఓడించి భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన శుభ సందర్భంగా జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు సూచనల మేరకు, పొదిలి పట్టణం బెల్లంకొండ నగర్‌లో మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయం దగ్గర బిజెపి నాయకులు, కార్యకర్తలు సమావేశమై ఆనందోత్సాహాలతో ఒకరికొకరు స్వీట్లు (జిలేబీలు) పంచుకొని, బొట్లు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్ మాట్లాడుతూ బిజెపి ఢిల్లీ రాష్ట్రంలో విజయంతోనే పరిమితం కాకుండా, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోవు రోజుల్లో బిజెపి తెలంగాణ, దక్షిణాది రాష్ట్రాలలో కూడా విజయ దుందుభి మోగిస్తుందన్నారు. పొదిలి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ ఖాదర్ భాషా, మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న అభివృద్ధి ,సేవలు చూసి దేశభక్తి భావంతో ముస్లిం మైనారిటీలు, మేధావులు, విద్యావేత్తలు బిజెపి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పాల నవీన్, జె.రాహుల్ దేవ్, ఎస్కే జావీద్, ఎస్కే హనీఫ్, పెన్షిత్, కె.కృష్ణవేణి, ఎం. నాగలక్ష్మి, ఎం అపర్ణ, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు





**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 8)**

డైనమిక్ లీడర్ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా పామూరు పట్టణంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన దైవం శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు పామూరు పట్టణ వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు టిడిపి నాయకులు వాయునేని రాఘవ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, నిత్యం ప్రజలతో మమేకమై ఉంటూ, ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు ఆరోగ్యంపై భరోసా కల్పిస్తూ, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే స్వర్గీయ ఎన్టీఆర్ నానుడిని నిజం చేస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ మదన వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యదర్శి గిరిరాజు నరసింహ బాబు ,లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, డివి మనోహర్, బిజెపి నాయకులు కొండశెట్టి రమణయ్య, పందిటి హరీష్, బండ్ల నారాయణ, తడికిమళ్ళ సుబ్బారావు, యోగేశ్వర్‌రెడ్డి, జనసేన టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com